గాంధీ జయంతి వేళ.. కాంగ్రెస్, బీఆర్ఎస్‌పై బండి సంజయ్ ఫైర్ 2

Neti Velugu
నేటి వెలుగు
నేటి సమాజం... నేటి వెలుగు...
తెలుగు దినపత్రిక
RNI NO. TELTEL/2023/88559
www.epaper.netivelugu.com
netivelugu63@gmail.com

నేటి వెలుగు
తెలుగు దినపత్రిక
రిపోర్టర్లు కావలెను
తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్
రెండు తెలుగు రాష్ట్రాలలో నేటి వెలుగు తెలుగు దినపత్రికలో పని చేయుటకు
జిల్లా బ్యూరో | జిల్లా స్టాఫ్
డివిజన్ అసెంబ్లీ ఇంచార్జిలు | మండల రిపోర్టర్లు
జూనియర్లకు సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
సంప్రదించవలసిన ఫోన్ నెంబరు
95532 76552
ఎడిటర్
నవీన్ కుమార్ గౌడ్

నల్గొండ | సంపుటి : 3 | సంచిక : 170 | పేజీలు : 4 | అక్టోబర్ 3 శనివారం 2026 | వెల రూ.

NALGONDA | VOL:3 | ISSUE: 170 | PAGES:4 | SATURDAY OCTOBER 3 2026 | Rs. 4:00

# ప్రభుత్వ పాఠశాలల్లో బ్రేక్‌ఫాస్ట్ పథకం: సీఎం రేవంత్ రెడ్డి



1. విద్యార్థుల శారీరక, విద్యా పురోగతిపై ప్రత్యేక నిఘా
2. ప్రాంతీయ అలవాట్లకు అనుగుణంగా బ్రేక్‌ఫాస్ట్ మెనూ
3. క్యాలరీల లెక్కింపుకు ప్రత్యేక యాప్‌ల వినియోగం
4. నవంబర్ 30లోగా సెంట్రల్ కిచెన్ల నిర్మాణం పూర్తి
5. డిసెంబర్ 9న రాష్ట్రవ్యాప్తంగా సెంట్రల్ కిచెన్ల ప్రారంభం
6. నాగర్‌కర్నూల్ కిచెన్‌కు రూ. 5.17 కోట్ల విరాళం
7. వికారాబాద్ సెంట్రల్ కిచెన్‌కు రూ. 4 కోట్ల ఆర్థిక సహాయం
8. బ్రేక్‌ఫాస్ట్ పథకానికి సంస్థలతో ఒప్పందాలు

**హైదరాబాద్, అక్టోబర్ 02**

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థుల ట్రాక్ రికార్డును నిర్వహించాలని, విద్యార్థుల శారీరక పెరుగుదల, విద్యా పురోగతి వంటి అంశాలను ఎప్పటికప్పుడు రికార్డు చేయాలని సిఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆహారంలో ఇ చ్చే పదార్థాల క్యాలరీలను లెక్కించడానికి యాప్‌లను ఉ పయోగించుకోవాలన్నారు. బ్రేక్‌ఫాస్ట్ వల్ల విద్యార్థులు సమయానికి పాఠశాలకు చేరుకుంటారని ఆహార నాణ్యత విషయంలో జాగ్రత్త లు పాటించాలని సిఎం సూచించారు. ప్రాంతాల వారీగా అక్కడి అలవాట్లకు అనుగుణంగా బ్రేక్‌ఫాస్ట్ తయారు చేయాలని ఆయన ఆదేశించారు. సెంట్రల్ కిచెన్‌లను కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం చేస్తామని సిఎం తెలిపారు. జీవితకాలం కొనసాగే కార్యక్రమం ఇది అని, కాబట్టి అత్యంత జాగ్రత్త వహించాలని ఆయన సూచించారు. నవంబర్ 30లోగా సెంట్రల్ కిచెన్లు పూర్తి అయ్యేలా చూడాలని, డిసెంబర్ 9న రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి సెంట్రల్ కిచెన్‌లను ప్రారంభించాలని ఆయన ఆదేశించారు.

(మిగతా 2వ పేజీలో..)

## ఆటో ఛార్జీల బాదుడు

**హైదరాబాద్, అక్టోబర్ 02 :**

తెలంగాణలో ఆటో మీటర్ చార్జీలను పెంచుతూ రవాణా శాఖ శుక్రవారం ఈ మేరకు జీవో నెం 46 విడుదల చేసింది. ఈ జీవో ప్రకారం మొదటి 1.6 కిలో మీటర్లకు కనీస చార్జీ రూ.30 గాను తర్వాత ప్రతి కిలో మీటర్‌కు రూ.14 నిర్ణయించారు. వెయిటింగ్ చార్జీ 75 పైసలకు పెరిగింది. నిబంధనలకు లోబడి అదనపు లగే జీ ఒక్కో ప్యాకేజి మీద 50 పైసలు వసూలు చేయనున్నారు. రాత్రి 11 గంటల నుంచి ఉదయం 5 గంటల వరకు సాధారణ చార్జీకి అదనంగా 1.5 రెట్లు చెల్లించాల్సి ఉంటుంది. కొ త్త రేట్లకు అనుగుణంగా మీటర్ల సవరించు కునేందుకు ఆటో డ్రైవర్లకు 3 నెలలు గడువు ఇచ్చింది. గతంలో 1.6 కిలో మీ టర్‌కు రూ.20 అదే విధంగా ప్రతి కిలో మీటర్‌కు రూ.11 చార్జీలు వసూలు చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం పెరిగిన చార్జీలతో పోలిస్తే ప్రతి 1.6 కిలో మీటర్ రూ.9 ,ప్రతి కిలో మీటర్‌కు రూ. 3 పెరిగినట్లైంది. గ్రేటర్ హైదరాబాద్‌లో సు మారు 1.30 లక్షల ఆటోలు నగర వ్యాప్తంగా తిరుగుతూ ఆర్టీసీ తర్వాత రెండో స్థానాన్ని ఆక్రమించిన సంగతి తెలిసిందే. అయితే ఈ పెంచిన ఆటో చార్జీల ప్రభావం ప్రయాణికుల మీద తీవ్ర ప్రభావం చూపుతుందని ఆందోళన వ్యక్తమవుతుంది. గతంలో 2 నుంచి మూడు కిలో మీటర్ల దూరానికి రూ.50 తీసుకునే ఆటో డ్రైవర్లు, ప్రస్తుతం పెరిగిన చా ర్జీల నేపథ్యంలో రూ.80 నుంచి రూ.100 తీసుకునే అవకా శం ఉంటుందంటున్నారు. ఇదిలా ఉండగా 2014 తర్వాత ఆటో చార్జీలు పెంచడం మొదటిసారి



## రైతాంగానికి వ్యవసాయ విశ్వ విద్యాలయం వెన్ను దన్నుగా ఉండాలి

### రైతాంగానికి కొత్త టెక్నాలజీలని అందించి నవ భారతానికి నాంది పలకాలి

### అగ్రి వర్సిటీలో జరిగిన మహాత్మాగాంధీ జయంతి వేడుకల్లో వ్యవసాయ మంత్రి తుమ్మల ఆకాంక్ష

**హైదరాబాద్, అక్టోబర్ 02 :**

రాజేంద్రనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియం లో మహాత్మా గాంధీ 157 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిధిగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరయ్యారు. జాతి పిత



(మిగతా 2వ పేజీలో..)

## హైదరాబాద్ అభివృద్ధికి రూ.52 వేల కోట్ల పనులు : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

### ప్రజా పాలనలో భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల విస్తరణ

### గత పదేళ్లలో నగరానికి ఒక్క చుక్క అదనపు తాగునీరు తీసుకురాలేదు

### కార్యక్రమానికి హాజరైన మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, అజారుద్దీన్,

### రేపు ఉదయం 11 గంటలకు బేగంపేట మెట్రో రైల్వే స్టేషన్ నుంచి ప్రయాణం చేయనున్న మంత్రులు

**హైదరాబాద్, అక్టోబర్ 02**

ప్రజా పాలనలో హైదరాబాద్ నగర అభివృద్ధికి రూ.52 వేల కోట్ల విలువైన మౌలిక వసతుల పనులు శరవేగంగా కొనసాగు తున్నాయని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. రోడ్లు, ఫ్లైఓవర్లు, బ్రిడ్జిలు, అండర్‌పాస్‌లు, తాగునీటి వసతులు తదితర రంగాల్లో భారీగా పనులు

(మిగతా 2వ పేజీలో..)




## జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి

### ఉద్రిక్తంగా మారిన జంతర్ మంతర్

న్యూఢిల్లీ : ఎస్ఐఆర్ అవకతవకల ఆరోపణలపై చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ సీజెపి చేపట్టిన ఆందోళన ఉద్రిక్తంగా మారింది. రాజధాని ఢిల్లీ, ఆర్థిక రాజధాని ముంబైలో నిరసనలు వెల్లువెత్తాయి. దీంతో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. నిరసనకారులను పోలీ సులు పెద్దఎత్తున అరెస్టులు చేశారు. జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలనే డిమాండ్‌పై ప్రతిపక్ష పార్టీలు, విద్యార్థి సంఘాలు శు క్రవారం



(మిగతా 2వ పేజీలో..)

## మనీలాండరింగ్ కేసులో మమతా బెనర్జీ: ఈడీ ప్రకటనతో రాజకీయ కలకలం!

### మనీలాండరింగ్ కేసులో మమత పేరును ప్రస్తావించిన ఈడీ

### మాజీ మంత్రి ఇంద్రనీల్ సేన్ సంస్థ నుంచి మమత ఖాతాలోకి రూ. 30 లక్షల బదిలీ

### ఈ సొమ్మును రాయల్టీ రూపంలో చెల్లించినట్లు ఇంద్రనీల్ సేన్ వాదన

### రూ. 85 కోట్ల టెండర్ల అక్రమాలపై ఈడీ దర్యాప్తు ముమ్మరం



(మిగతా 2వ పేజీలో..)

నేటి వెలుగు
నేటి సమాజం... నేటి వెలుగు...
తెలుగు దినపత్రిక
పి. నవీన్ కుమార్ గౌడ్
ఎడిటర్ & పబ్లిషర్

# ప్రభుత్వ పాఠశాలల్లో బ్రేక్‌ఫాస్ట్ పథకం : సీఎం రేవంత్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

రూ. 5.17 కోట్ల చెక్కును అందచేసిన జున్నా సోలార్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో హరే కృష్ణ ఫౌండేషన్ ప్రతినిధులు కలిశారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్ కోసం హరే కృష్ణ ఫౌండేషన్‌తో జున్నా సోలార్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్, చైన్ ల్యాబ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌లు ఒప్పందం చేసుకున్నాయి. నాగర్‌క ర్నూల్, వికారాబాద్‌లలో ఆధునిక సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్‌ల ఏర్పాటుకు హరే కృష్ణ ఫౌండేషన్‌కు ఈ రెండు సంస్థలు సహకారం అందించనున్నాయి. నాగర్‌కర్నూల్‌లో సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా హరే కృష్ణ ఫౌండేషన్‌కు జున్నా సోలార్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సిఎండీ శేఖర్ రెడ్డి, సీఈఓ అనిల్ బాబు రూ. 5.17 కోట్ల చెక్కును అందచేశారు. వికారాబాద్‌లో ఆధునిక సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ నిర్మాణం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రూ. 4 కోట్ల చెక్కును హరే కృష్ణ ఫౌండేషన్‌కు చైన్ ల్యాబ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధి సమంత డే, వైస్ ప్రెసిడెంట్ బుగత సంతోష్ కుమార్‌లు అందించారు. నిధులు అందించిన సంస్థల ప్రతినిధులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి, సిఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్, హరే కృష్ణ ప్రతినిధి సత్య గౌర చంద్ర దాస్ స్వామీజీలు పాల్గొన్నారు.

# రైతాంగానికి వ్యవసాయ విశ్వ విద్యాలయం వెన్ను దన్నుగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)

మహాత్మా గాంధీ, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రిల జయంతి కార్యక్రమాలని ఇంత ఘనంగా నిర్వహించినందుకు వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉప కులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య ని మంత్రి అభినందించారు. అటువంటి మహనీయుల త్యాగాలని, పద్ధతులని స్ఫూర్తి గా తీసుకోవాలని ఆయన సూచించారు. నేడు మనం స్వేచ్ఛా వాయువుల ని పీల్చుడానికి మహాత్మా గాంధీ అహింసా పోరాటం, త్యాగాలే కారణ మన్నారు. ఆనాటి ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి చేతుల మీదుగా ఏర్పాటు అయిన ఈ వ్యవసాయ విశ్వవిద్యాలయం నేడు దేశం లోనే వ్యవసాయ రంగానికి తలమానికం గా నిలిచిందని మంత్రి అభినందించారు. నిరంతరం రైతాంగానికి చేదోడు, వాదోడు గా ఉంటూ కొత్త టెక్నాలజీలని అందించి వారు అధిక దిగుబడులు సాధించి స్థిర ఆదాయం పొందేలా విశ్వవిద్యాలయం సిబ్బంది చూడాలని మంత్రి సూచించారు. తద్వారా నవభారతానికి నాంది పలకాలని తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. మహాత్మా గాంధీ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని రాజేంద్రనగర్ శాసనసభ్యులు టి. ప్రకాష్ గౌడ్ కోరారు. అనేక మంచి కార్యక్రమాలు నిర్వహిస్తూ వ్యవసాయ విశ్వవిద్యాలయం అసమాన సేవలు అందిస్తోందని ప్రకాష్ గౌడ్ అభిప్రాయపడ్డారు. నేటి యువత లో స్వాతంత్ర్య పోరాట చరిత్ర పై అవగాహన కల్పించడం కోసమే మహాత్మా గాంధీ జయంతి కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించామని వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉప కులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య అన్నారు. వారి త్యాగాలని స్మరించుకొని స్ఫూర్తి పొందాలని ఆయన అన్నారు. అందుకే అన్ని విశ్వవిద్యాలయాల విద్యార్థులకి వ్యాసరచన, వృక్తత్వ పోటీలని నిర్వహించామని వివరించారు. 1965 లో నాటి ప్రధాన మంత్రి లాల్ బహదూర్ శాస్త్రి ఈ వ్యవసాయ విశ్వ విద్యాలయాన్ని జాతికి అంకితం చేశారని తెలిపారు. ఆ మహనీయుల స్ఫూర్తి తో దేశ వ్యవసాయ, గ్రామీణ రంగాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేసి వికసిత్ భారత్ ని సాధించాలని అల్దాస్ జానయ్య కోరారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధులు ఉన్నం వెంకయ్య, జి. నర్సయ్య, వెంకటేశ్వరరావులని, గాంధీయన్ స్కాలర్, హైకోర్టు న్యాయవాది డాక్టర్ ఏ. రఘు కుమార్ లని మంత్రి సత్కరించారు. అదే విధంగా రాష్ట్రం లోని 15 విశ్వవిద్యాలయాల విద్యార్థుల కి తెలుగు, ఆంగ్లం లో నిర్వహించిన వ్యాసరచన,వృక్తత్వ పోటీలలో మొదటి, రెండవ స్థానాల్లో నిలిచిన ఎనిమిది మంది విద్యార్థులకి మంత్రి, ఉప కులపతి, ఇతర అధికారులు బహుమతులు అందచేశారు.వ్యవసాయ విశ్వవిద్యాలయ విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి,వివిధ విశ్వవిద్యాలయాల అధికారులు,విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

ఢిల్లీలో రోడ్లెక్కాయి. దీంతో జంతర్ మంతర్, సమీపంలోని పలు ప్రాంతాల నుంచి ఢిల్లీ పోలీసులు 1,100 మంది ఆందోళనకారులను నిర్బంధించారు. నిరసనల సందర్భంగా 'ఏక్ కచోరీ, దో సమోసా, జ్ఞానేశ్ తుమ్హారా క్యా భరోసా', 'గలీ గలీ మే షోర్ హై, మోడీ-జ్ఞానేశ్ ఓట్ చోరీ హై' అంటూ నినాదాలు మిన్నంటాయి. ఎస్ఐఆర్‌లో అక్రమాలు జరిగాయని, పెద్ద సంఖ్యలో ఓటర్ల పేర్లను తొలగించారని ఆరోపిస్తూ జ్ఞానేశ్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఆందోళనల్లో ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) నేతలు, ఏఐఎస్ఏ, ఎస్ఎఫ్ఐ, ఎన్ఎస్‌యుఐ తదితర విద్యార్థి, యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు. జంతర్ మంతర్ వద్ద ఆప్ నేతలు అతిషి, సౌరబ్ భరద్వాజ్, సంజయ్ సింగ్, సంజీవ్ ఝా, సీపీఎం ప్రధాన కార్యదర్శి ఎంఎ బేబి, పార్టీ వెటరన్ నేత బ్రిందా కారత్, సీపీఐ జాతీయ కార్యదర్శి పి.సంతోష్ కుమార్, ఆర్జేడీ నేత మనో ఝా, సామాజిక కార్యకర్త యోగేంద్ర యాదవ్, ఏఐఎస్ఏ అధ్యక్షురాలు నేహా బోరా, డీవైఎఫ్ఐ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఎఎ రహీమ్, జేఎన్ఎస్‌యూ మాజీ అధ్యక్షుడు ఐషే ఘోష్ తదితరులను పోలీసులు నిర్బంధించారు.

ముంబైలో...

మరోవైపు, సీఈసీకి వ్యతిరేకంగా క్రాంతి జనతా పార్టీ (సీజేపీ) ముంబైలో నిరసనలు చేపట్టించింది. ఈ కార్యక్రమానికి కూడా పోలీసులు అనుమతి నిరాకరించారు. దీంతో ముంబైలోని శివాజీ పార్క్‌లో నిర్వహించిన సీజేపీ ఆందోళనకు వేలాది మంది యువతీ యువకులు తరలివచ్చారు. ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎస్ వంటి సంఘాల కార్యకర్తలు కూడా పాల్గొన్నారు. ప్రముఖ నటులు షబానా అజ్మీ, నసీరుద్దీన్ షా, గాయకుడు విశాల్ దద్లానీ, మహాత్మాగాంధీ మునిమనవడు, సామాజిక కార్యకర్త తుషార్ గాంధీ ఆందోళనలో పాల్గొన్నారు.

# హైదరాబాద్ అభివృద్ధికి రూ.52 వేల కోట్ల పనులు : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

(మొదటి పేజీ తరువాయి)

చేపట్టామని చెప్పారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని హైదరాబాద్‌ను మరింత అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతోందన్నారు. హైదరాబాద్ ప్రజాభవన్‌లో శుక్రవారం తెలంగాణ ఆర్టీసీ--మెట్రో రైల్ కామన్ పాస్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మాట్లాడారు. నగరం వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ప్రజలకు అవసరమైన పౌర సదుపాయాలను ఇప్పటి నుంచే విస్తరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం కేవలం ప్రచారానికి పరిమితం కాకుండా పనులు చేసి వాటి ఫలితాలను ప్రజలకు చూపించాలనే విధానంతో ముందుకు సాగుతోందని భట్టి అన్నారు. హెచ్‌ఎండిఎ పరిధిలో రూ.35 వేల కోట్లతో రోడ్లు, ఫ్లైఓవర్లు, బ్రిడ్జిల వంటి భారీ మౌలిక వసతుల పనులు చేపట్టామని తెలిపారు. జీహెచ్ఎంసీ, వాటర్ వర్క్స్, అండర్‌పాస్‌లు, ఫ్లైఓవర్లు, ఇతర అభివృద్ధి పనులతో కలిపి నగరంలో మొత్తం రూ.52 వేల కోట్ల విలువైన పనులు కొనసాగుతున్నాయని వెల్లడించారు. ?హైదరాబాద్ అభివృద్ధిలో గత కాంగ్రెస్ ప్రభుత్వాల పాత్రను ప్రస్తావిస్తూ.. నగరానికి తాగునీటి అవసరాలను తీర్చేందుకు కృష్ణా, గోదావరి, మంజీరా జలాలను గత కాంగ్రెస్ ప్రభుత్వాలే తీసుకొచ్చాయని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన తర్వాత పదేళ్లపాటు అధికారంలో ఉన్న ప్రభుత్వం నగరానికి ఒక్క చుక్క అదనపు తాగునీటిని కూడా తీసుకురాలేదని విమర్శించారు.

గండిపేట నీటిని నిజాం పాలనలోనే తీసుకొచ్చారని, ఆ తర్వాత హైదరాబాద్ తాగునీటి అవసరాల కోసం కృష్ణా, మంజీరా, గోదావరి జలాలను కాంగ్రెస్ ప్రభుత్వాలు అందుబాటులోకి తెచ్చాయని చెప్పారు.

కాంగ్రెస్ హయాంలోనే కీలక ప్రాజెక్టులు

హైదరాబాద్‌కు మణిహారంగా నిలిచిన ఔటర్ రింగ్ రోడ్డు, అంతర్జాతీయ విమానాశ్రయం కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలోనే వచ్చాయని తెలిపారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ, ట్రిపుల్ ఐటీ వంటి విద్యాసంస్థలతో పాటు భేల్, ఈసిఐఎల్, డీఆర్ డీఓ, బీడీఎల్, మిధాని, ఐడిపిఎల్ వంటి అనేక ప్రభుత్వ రంగ సంస్థలు కూడా అప్పటి కాంగ్రెస్ పాలనలోనే ఏర్పాటయ్యాయని చెప్పారు. వీటి ద్వారా వేలాది మందికి ఉపాధి అవకాశాలు లభించాయని అన్నారు. హైదరాబాద్ నగరంలో ప్రజా రవాణాను మరింత మెరుగుపరిచేందుకు మెట్రో రైల్‌ను 122 కిలోమీటర్ల మేర విస్తరించనున్నట్లు తెలిపారు. ఓల్డ్ సిటీ, ఎయిర్‌పోర్టు, పటాన్‌చెరు, హయత్‌నగర్ ప్రాంతాలకు మెట్రో కనెక్టివిటీ కల్పించేందుకు సుమారు రూ.38 వేల కోట్లతో ఫేజ్--2 ప్రాజెక్టును చేపట్టనున్నట్లు చెప్పారు. హైదరాబాద్ అభివృద్ధిని నగర పరిధి దాటి రాష్ట్రవ్యాప్తంగా విస్తరించాలనే ఉద్దేశంతో రీజినల్ రింగ్ రోడ్డు (ట్రిపుల్‌ఆర్) ప్రాజెక్టును చేపట్టామని తెలిపారు. 362 కిలోమీటర్ల మేర అన్ని జిల్లాలను అనుసంధానించే ఈ ప్రాజెక్టుకు రూ.30,627 కోట్ల వ్యయం అవుతుందని చెప్పారు. ఓఆర్ఆర్, ట్రిపుల్‌ఆర్ లను అనుసంధానిస్తూ 21 రేడియల్ రోడ్లను అభివృద్ధి చేస్తున్నామని, ఇప్పటికే 10 రోడ్ల అలైన్‌మెంట్‌కు అనుమతులు ఇచ్చామని, రెండు రోడ్ల పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. హైదరాబాద్ నగరానికి కీలకమైన మూసీ నది పునరుజ్జీవనానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని భట్టి చెప్పారు. సుమారు 55--56 కిలోమీటర్ల మేర ప్రవహించే మూసీని ప్రక్షాళన చేసి, నగరానికి మెరుగైన పర్యావరణ వాతావరణాన్ని అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఫేజ్--1 పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయని తెలిపారు.

ఎలక్ట్రిక్ బస్సులతో కాలుష్య నియంత్రణ

హైదరాబాద్‌లో వాయు కాలుష్యాన్ని తగ్గించేందుకు డీజిల్ ఆర్టీసీ బస్సుల స్థానంలో ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెడుతున్నామని భట్టి తెలిపారు. ఇప్పటికే 550 ఎలక్ట్రిక్ బస్సులు అందుబాటులోకి వచ్చాయని, మరో 2,200 బస్సులను భవిష్యత్తులో ప్రవేశపెట్టనున్నట్లు చెప్పారు. ఆటో డ్రైవర్లు డీజిల్ ఆటోలను ఎలక్ట్రిక్ ఆటోలుగా మార్చుకునేందుకు రెట్రోఫిట్టింగ్ కోసం రూ.200 కోట్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. హైదరాబాద్‌ను అంతర్జాతీయ స్థాయి నగరంగా తీర్చిదిద్దే లక్ష్యంతో 30 వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేస్తున్నామని భట్టి తెలిపారు. ఈ ప్రాజెక్టులతో హైదరాబాద్ మరింత నివాసయోగ్యమైన నగరంగా మారుతుందని, పెట్టుబడులు, పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అన్నారు.

ఆర్టీసీ--మెట్రో కామన్ పాస్ ప్రారంభం

నగర ప్రయాణికుల ఇబ్బందులను తగ్గించేందుకు ఆర్టీసీ, మెట్రో రైల్ కామన్ పాస్ విధానాన్ని ప్రారంభించడం అభినందనీయమని భట్టి అన్నారు. వన్‌డే పాస్ నుంచి వన్‌మంత్ పాస్ వరకు రెండు రవాణా వ్యవస్థల్లోనూ ఉపయోగించుకునేలా ఈ సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకువచ్చిన రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు అభినందనలు తెలిపారు. తాను, రాష్ట్ర మంత్రులంతా రూ.500 చెల్లించి వన్‌డే పాస్‌లు కొనుగోలు చేశామని చెప్పారు. శనివారం ఉదయం బేగంపేట మెట్రో స్టేషన్ నుంచి మెట్రోలో ప్రయాణించి, అనంతరం ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తూ కామన్ పాస్ సౌకర్యాన్ని స్వయంగా పరిశీలించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, అజారుద్దీన్, ప్రభుత్వ విప్ శాసనమండలి సభ్యులు అద్దంకి దయాకర్, మహేందర్ రెడ్డి , ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, రవాణా శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# మనీలాండరింగ్ కేసులో మమతా బెనర్జీ: ఈడీ ప్రకటనతో రాజకీయ కలకలం!

మనీలాండరింగ్ కేసుకు సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విడుదల చేసిన ఒక ప్రకటనలో బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, మాజీ మంత్రి ఇంద్రనీల్ సేన్ పేర్లను ప్రస్తావించింది. ఇంద్రనీల్ సేన్‌కు చెందిన 'ఆక్టేవ్ రికార్డ్స్' అనే సంస్థ ఖాతా నుంచి మమతా బెనర్జీ బ్యాంకు ఖాతాలోకి దాదాపు రూ. 30 లక్షలు బదిలీ అయినట్లు ఈడీ తన ప్రకటనలో పేర్కొనడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ నగదు బదిలీపై ఇంద్రనీల్ సేన్‌ను ప్రశ్నించగా, ఆ మొత్తాన్ని రాయల్టీ రూపంలోనే మమతకు చెల్లించానని ఆయన చెప్పినట్లు ఈడీ వెల్లడించింది. గతంలో మమతా బెనర్జీ నేతృత్వంలోని ప్రభుత్వంలో ఇంద్రనీల్ సేన్ పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రిగా పనిచేశారు. ఆ సమయంలో ఆయన సన్నిహితులకు చెందిన సంస్థలకు రూ. 85 కోట్లకు పైగా విలువైన ప్రభుత్వ టెండర్లను అక్రమంగా కేటాయించారని ఈడీ ఆరోపించింది. ఈ టెండర్లు దక్కించుకున్న సంస్థల నుంచి పెద్ద మొత్తంలో నగదును ఇంద్రనీల్ సేన్ బంధువుల సంస్థలకు, ఆ తర్వాత ఆయన వ్యక్తిగత ఖాతాలకు మళ్లించినట్లు ఈడీ దర్యాప్తులో తేలింది. ఇంద్రనీల్ సేన్, ఆయన సంస్థ 'ఆక్టేవ్ రికార్డ్స్' ఖాతాల్లోకి రూ. 3.3 కోట్లకు పైగా నగదు జమ అయినట్లు ఈడీ గుర్తించింది. ఈ కేసుకు సంబంధించి ఇప్పటికే సోదాలు నిర్వహించి కీలకమైన పత్రాలు, డిజిటల్ ఆధారాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపింది. 'మాస్ ఆర్ట్' అనే మరో కేసులో కూడా ఇంద్రనీల్ సేన్‌పై ఈడీ విచారణ కొనసాగుతోంది. ఈ కేసులో ఇప్పటికే ఆయనను సుదీర్ఘంగా ప్రశ్నించారు. కాగా, తాజా ఆరోపణలపై మమతా బెనర్జీ వర్గానికి చెందిన తృణమూల్ కాంగ్రెస్ నేతలు గానీ, ఇంద్రనీల్ సేన్ గానీ ఇప్పటివరకు స్పందించలేదు. ఈ వ్యవహారంపై తదుపరి దర్యాప్తు కొనసాగుతోందని ఈడీ స్పష్టం చేసింది.

# గాంధీ జయంతి వేళ.. కాంగ్రెస్, బీఆర్ఎస్‌పై బండి సంజయ్ ఫైర్

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ శుక్రవారం గాంధీ జయంతి వేడుకల సందర్భంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. జమ్మికుంటలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. గాంధీ వారసత్వం తమదేనని చెప్పుకునే నైతిక అర్హత ఆ పార్టీలకు లేదని ఆయన విమర్శించారు. శ్రీరాముడిని "ధనికుల దేవుడు"గా అభివర్ణించిన కాంగ్రెస్ నేతల వ్యాఖ్యలపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.నిత్యం 'రామ' నామాన్ని జపించిన గాంధీ ఆరాధించిన రాముడు, కేవలం ధనికులకే దేవుడా, లేక ప్రజలందరి దేవుడా? అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా కాంగ్రెస్ నేతలను బండి సంజయ్ ప్రశ్నించారు. గాంధీజీ సత్యం, ధర్మం, న్యాయంతో కూడిన సనాతన ధర్మాన్ని పాటించారని ఆయన గుర్తుచేశారు. ప్రస్తుత కాంగ్రెస్, వారసత్వ రాజకీయాలు, అవినీతి, హిందూత్వ వ్యతిరేకత విధానాలతో నడిచే "ఇటలీ నేషనల్ కాంగ్రెస్" అని, దీనిని నడిపిస్తున్నది "డూప్లికేట్ గాంధీ కుటుంబం" అని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, ప్రజల దృష్టిని మళ్లించేందుకే హిందూ సమాజాన్ని విభజించే కుట్రలు చేస్తోందని విమర్శించారు.మరోవైపు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై కూడా బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ ఫామ్‌హౌస్‌కే పరిమితమై గాంధీ, అంబేద్కర్ వంటి జాతీయ నేతల జయంతి కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారని విమర్శించారు. ఎన్నికల్లో ఓటమి అనంతరం ప్రజా జీవితానికి దూరమైన కేసీఆర్, ప్రపంచంలోనే అత్యంత అహంకారపూరిత నాయకుడని దుయ్యబట్టారు. గాంధీ కలలు కన్న రామరాజ్యం, స్వచ్ఛ భారత్ వంటి ఆశయాలను ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం నెరవేరుస్తోందని, గాంధీకి నిజమైన వారసులు తామేనని ఆయన స్పష్టం చేశారు.త్వరలో జరగనున్న ఖైరతాబాద్ అసెంబ్లీ ఉపఎన్నికను ప్రస్తావిస్తూ, ఈ ఎన్నిక రావడానికి కాంగ్రెస్ పార్టీయే కారణమని సంజయ్ ఆరోపించారు. ఆ నియోజకవర్గంలోని 2 లక్షల మంది హిందూ ఓటర్లను విస్మరించి, కేవలం 32,000 ముస్లిం ఓట్లపైనే కాంగ్రెస్ ఆశలు పెట్టుకుందని విమర్శించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కలిసినా ప్రజలు వారిని తిరస్కరిస్తారని, ఖైరతాబాద్‌లో హిందూ ఓటర్లను ఏకం చేసి బీజేపీని గెలిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. "డబుల్ ఇంజిన్" సర్కారుతోనే తెలంగాణ సమగ్రాభివృద్ధి సాధ్యమని ఆయన పునరుద్ఘాటించారు.



# జర్నలిస్టులకూ క్యాష్ లెస్ హెల్త్ కార్డులు ఇవ్వాలి






- ప్రభుత్వ ఉద్యోగుల తరహాలోనే జర్నలిస్టులు సైతం సేవలశీదిస్తున్నారు
- పోస్టు కార్డు ఉద్యమ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే143 అధ్యక్షుడు జయశంకర్ గౌడ్

**నల్లగొండ అక్టోబర్ 2 నేటి వెలుగు ప్రతినిధి:**
అక్రిడిటేషన్ అర్హత కలిగిన జర్నలిస్టులందరికీ ప్రభుత్వ ఉద్యోగులకు అందిస్తున్న మాదిరి క్యాష్ లెస్ హెల్త్ కార్డుల మంజూరు చేయడంతో పాటు జర్నలిస్టుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ టియుడబ్ల్యూజే143 ఆధ్వర్యంలో ఉత్తరాల ఉద్యమాన్ని ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా 8 రోజులపాటు ఈ నిరసన కార్యక్రమాలు చేపట్టాలని యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు అల్లం నారాయణ, ప్రధాన కార్యదర్శి అస్కాని మారుతీ సాగర్ పిలుపు మేరకు మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని నల్లగొండ జిల్లా కేంద్రంలోని రామగిరి చౌరస్తాలో ఉన్న గాంధీ జీ వి గ్రహం వద్ద కార్యక్రమం నిర్వహించారు. ముందుగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివ చ్చిన జర్నలిస్టులు ర్యాలీగా గాంధీ విగ్రహం వద్దకు చేరుకున్నారు. అనంతరం మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షుడు గుండగోని జయశంకర్ గౌడ్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని, ప్రభుత్వం వెంటనే స్పందించాలని నినాదాలు చేశారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పోస్టుకార్డుల ద్వారా తమ డిమాండ్లను తెలియజేసేలా ఉత్తరాల ఉద్యమాన్ని ప్రారంభించమన్నారు. ప్రతి జర్నలిస్టు పోస్టుకార్డుపై తమ సమస్యలు, డిమాండ్లను రాసి ముఖ్యమంత్రికి చేరేలా కార్యక్రమాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు. జర్నలిస్టుల సంక్షేమం, భద్రతకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పథకాలను అమలు చేసేది అధికారులైతే అంతకు మించిన సేవలను అంది స్తూ జర్నలిస్టులు సైతం ఆపథకాలను ప్రజలకు తెలియజేయడంలో సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. లక్షల్లో వేతనాలు ఇవ్వడంతో పాటు రిటైర్డ్ మెంటుబెన్ఫిట్స్ అందిస్తూ క్యాష్ లెస్ హెల్త్ కార్డులు ఉద్యోగులకు ఇచ్చినటు వంటి ప్రభుత్వం అదే స్థాయిలో సేవలు అందిస్తున్న జర్నలిస్టులకు కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు. వృత్తిలో నిమగ్నమై నేడు అనేకమంది జర్నలిస్టులు అనా రోగ్యం పాలవుతున్న నేపథ్యంలో డబ్బులు లేక చికిత్స చేయించుకోలేక మరణిస్తున్న సంఘటనలు అనేక చోటు చేసుకున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఉన్నటువంటి హెల్త్ కార్డులు ఒక్క నిమ్స్ ఆస్పత్రిలోనే పనిచేస్తున్నాయని ఆ పద్ధతిని మార్చి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో పనిచేసే విధంగా జీవో జారీ చేసి క్యాష్ లెస్ హెల్త్ కార్డులు ఇవ్వాలని ఆయన ప్రభుత్వా న్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు పోస్టుకార్డు లపై క్యాసెలెస్ హెల్త్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ప్రతి ఒక్కరు రాసి స్థానిక తపాలా కార్యాలయం ద్వారా సీఎంలోకి పం పించడం జరిగింది. ప్రభుత్వం వెం టనే స్పందించి జర్నలిస్టుల న్యాయపరమైన డిమాండ్లను నెరవేర్చాలని యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర నాయకులు గోలి విజయ్ కుమార్, నకిరేకంటి శ్రీనివాస్ గౌడ్, నీలం వెంకట మధు, సల్వాది జానయ్య, ముచర్ల విజయ్, ఆకాష్, ముచర్ల శ్రీనివాస్, నరసింహ రావు, లక్ష్మీనారాయణ, నరేందర్, జానీ, పోగుల రమేష్ గౌడ్, బొడ్డుపల్లి రామ కృష్ణ, చిక్కుల యాదగిరి, పేరం సుభాష్, కారింగు వెంకన్న, శ్రీనివాస్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవే గాంధీజీకి నిజమైన నివాళి





**రక్తదాన ప్రతిజ్ఞ.. అన్నదానం.. ఎమ్మెల్సీ సారయ్యతో సేవా కార్యక్రమాలపై చర్చ**

**రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను విస్తృతం చేస్తాం: బేతి అశోక్ బాబు**

**వరంగల్ ప్రతినిధి , అక్టోబర్ 2,(నేటి వెలుగు ప్రతినిధి):**
మహాత్మా గాంధీజీ జయంతిని పురస్కరించుకొని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, వరంగల్ ఆధ్వర్యంలో శుక్రవారం పలు సేవా, సామాజిక కార్యక్రమాలను నిర్వహించారు. అబ్బనీకుంటలో గాంధీజీ విగ్రహానికి నివాళులర్పించడంతో పాటు రక్తదాన ప్రతిజ్ఞ, లేబర్ కాలనీలో అన్నదానం, ఎమ్మెల్సీ, మాజీ మంత్రి బస్వరాజు సారయ్యను మర్యాదపూర్వకంగా కలిసిన కార్యక్రమాలు నిర్వహించారు.

అబ్బనీకుంటలో గాంధీజీకి ఘన నివాళులు అబ్బనీకుంటలోని మహాత్మా గాంధీజీ విగ్రహానికి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, వరంగల్ చైర్మన్ బేతి అశోక్ బాబు, టీ ఎన్ జి ఓ ఎస్ హనుమకొండ అధ్యక్షులు, జేఏసీ చైర్మన్ ఆకుల రాజేందర్, వైస్ చైర్మన్ శానబోయిన రాజ్ కుమార్, పాలక మండలి సభ్యులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గాంధీజీ చూపిన సత్యం, అహింస, సేవా మార్గాలను స్ఫూర్తిగా తీసుకుని రక్తదానాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో కార్యక్రమానికి హాజరైన వారితో రక్తదాన ప్రతిజ్ఞ చేయించారు. అత్యవసర సమయాల్లో రక్తం అందుబాటులో ఉండేలా ప్రజల్లో అవగాహన కల్పించడం, రక్తదాన కార్యక్రమాల్లో ప్రజలను భాగస్వామ్యం చేయడం రెడ్ క్రాస్ ప్రధాన లక్ష్యాల్లో భాగమని నిర్వాహకులు తెలిపారు.

లేబర్ కాలనీలో అన్నదానం
అనంతరం చేయూత గౌరవ సభ్యులు కుడికాల శ్యామ్ ఆధ్వర్యంలో లేబర్ కాలనీలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, వరంగల్ చైర్మన్ బేతి అశోక్ బాబు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కుడికాల శ్యామ్ ఆధ్వర్యంలో చైర్మన్ బేతి అశోక్ బాబు, వైస్ చైర్మన్ శానబోయిన రాజ్ కుమార్, పాలక మండలి సభ్యులను ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్యతో రెడ్ క్రాస్ పాలక మండలి భేటీ అనంతరం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, వరంగల్ నూతన పాలక మండలి సభ్యులు తెలంగాణ శాసన మండలి సభ్యులు, మాజీ మంత్రి బస్వరాజు సారయ్యను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సారయ్య పాలక మండలి సభ్యులను సన్మానించి అభినందించారు. రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో భవిష్యత్తులో చేపట్టనున్న సేవా కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు, విపత్తుల సమయంలో సహాయక చర్యలు, పేదలు, నిరుపేదలకు అందించే సేవలపై ఈ సందర్భంగా చర్చించారు. గాంధీజీ ఆశయాలను ఆచరణలో పెట్టాలి ఈ సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, వరంగల్ చైర్మన్ బేతి అశోక్ బాబు మాట్లాడుతూ.. గాంధీజీకి నివాళి కేవలం పూలమాలలు వేయడంతో ముగియకూడదని, ఆయన చూపిన సేవా మార్గాన్ని ఆచరణలో పెట్టడం ద్వారానే నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని అన్నారు. ప్రజల్లో సేవాభావాన్ని మరింత పెంపొందిస్తూ రక్తదానం, విపత్తుల సమయంలో సహాయక చర్యలు, పేదలు, నిరుపేదలకు సహాయం వంటి కార్యక్రమాలను రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో మరింత విస్తృతంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, వరంగల్ చైర్మన్ బేతి అశోక్ బాబు, వైస్ చైర్మన్ శానబోయిన రాజ్ కుమార్, పాలక మండలి సభ్యులు కుసుమ సత్యనారాయణ, మామిడాల రమేష్ బాబు, తోట సంపత్ కుమార్, మండల పరుష రాములు, పుల్లూరు ప్రవీణ్ కుమార్, ఆకుల రాజేందర్, బైరి సోమన్న, కుడికాల వేణు, లక్ష్మీ ప్రసాద్, మూడెడ్ల సతీష్, బేతి రాజు తదితరులు పాల్గొన్నారు. అబ్బనీకుంట వాస్తవ్యులు గడ్డమీది రాజేష్, బంక కుమారస్వామి, లకుం రవి, అనుముల జనార్ధన్, అడ్వకేట్ సురేష్, సాగర్, ఆదేపు రవి, అరుణ్ తదితరులతో పాటు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# పిల్లల్లో జింక్ లోపం నష్టాలు...

ప్రతి తల్లిదండ్రులకి వారి పిల్లలే ఒక ప్రపంచంగా భావిస్తూ, వారు పడిన కష్టం వారి పిల్లలు పడకూడదు అంటు,వారికి ఏమి ఇష్టమైతే ఆట వస్తువులు కొనివ్వడం,ఇష్టమైన ఆహారాలను అతిగా ఇవ్వడం, సరైన క్రమశిక్షణలో పెట్టకపోవడం వంటి వాటి వల్ల సమాజా నికి ఎంత హాని కలుగుతుందో అంతే మోతాదులో వారి ఆరోగ్యం కూడా దెబ్బతింటుందని గ్రహించలేకపోతున్నారు. పిల్లలకు పోషకాహార లోపాలలో తలెత్తడం వాళ్ళ వారి ఆరోగ్యం రోజురోజుకి క్షీణిస్తోందని వైద్య నిపుణులు కూడా హెచ్చరిస్తూ ఉన్నారు.మరి ముఖ్యంగా 10 మందిలో 6 మంది పిల్లలు జింక్ లోపాలతో బాధపడుతున్నారని,దాని వల్ల చాలా అనారోగ్యాలు కలుగుతాయని హెచ్చరిస్తున్నారు కూడా. రోగనిరోధక వ్యవస్థ దెబ్బ తినడం. : పిల్లలు తినే ఆహారాల్లో జింకు లోపం వల్ల,రోగాలకు కారణమైన బ్యాక్టీరియా మరియు ఫంగస్ తో సైనికుడిలా పోరాడే రోగనిరోధక వ్యవస్థ దెబ్బతింటుందని చాలా పరిశోదనాల్లో కూడా తేలింది.కావున ఇమ్యూన్ సిస్టమ్ సరిగా పని చేసేందుకు జింక్ అధికంగా ఉన్న గుమ్మడి కాయ,గుమ్మడి గింజలు,బాదాం,పాలు, అరటిపండు వంటి ఆహారాలను అధికంగా ఇవ్వడం అలవాటు చేయండి. బ్లడ్ క్లాటింగ్ అవకపోవడం..: పిల్లలు తరుచూ దెబ్బలు తగిలించుకుంటూనే ఉంటారు.కొంతమందికి బ్లడ్ కొంతసేపు వచ్చి,గాయం దగ్గర బ్లడ్ క్లాట్ అవుతుంది.కానీ జింక్ లోపం కలవారికి బ్లడ్ గడ్డ కట్టకుండా, దారాలంగా రక్తం వస్తూనే ఉంటుంది. రక్తహీనత ఏర్పడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.కావున పిల్లలకు బ్లడ్ క్లాటింగ్ సక్రమంగా జరగాలంటే జింకు ఉన్న ఆహారాలు ఎక్కువగా ఇవ్వడం చాలా అవసరం.



## ఎర్రబొడ అంగన్వాడీ కేంద్రంలో అగ్నిప్రమాదం.

**రంగారెడ్డి అక్టోబర్ 2 నేటి వెలుగు ప్రతినిధి:**
ఎర్రబొడ అంగన్వాడీ కేంద్రంలో ఈరోజు అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. అగ్నిప్రమాదం జరిగిన విషయాన్ని అంగన్వాడీ ఉపాధ్యాయురాలు అధికారుల దృష్టికి తీసుకురావడంతో, వెంటనే జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారికి సమాచారం అందించారు. జిల్లా కలెక్టర్, జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారి ఆదేశాల మేరకు సీడీపీఓ కవిత, సూపర్‌వైజర్ శారద ఎఱ్ఱబొడ అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. అనంతరం స్థానికులతో మాట్లాడి అగ్ని ప్రమాదానికి సంబంధించిన వివరాలనుసేకరించారు.అగ్నిప్రమాదంలో అంగన్వాడీ కేంద్రంలోని బరువు తూచే పరికరాలు, ఆట వస్తువులు, పాత రిజిస్టర్లు, 90 గుడ్లు, 50 కిలోల బియ్యం దెబ్బతిన్నట్లు అధికారులు గుర్తించారు. జరిగిన నష్టానికి సంబంధించిన పూర్తి వివరాలతో జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారికి నివేదిక సమర్పించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అగ్నిప్రమాద ఘటనపై అత్తాపూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అగ్నిప్రమాదానికి గల కారణాలపైపోలీసులువిచారణ కొనసాగిస్తున్నారు.



## గాంధీ, శాస్త్రి ఆశయాలను ఆచరించాలి...మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది, కమిషనర్ హన్మంత రెడ్డి...

**సూర్యాపేట పట్టణం అక్టోబర్ 2, నేటి వెలుగు ప్రతినిధి:**
జాతిపిత మహాత్మా గాంధీ, మాజీ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి జయంతిల సందర్భంగా శుక్రవారం సూర్యాపేట మున్సిపల్ కార్యాలయంలో వారి చిత్రపటాలకు మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది, మున్సిపల్ కమిషనర్ హన్మంత రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ అహింస, సత్యాగ్రహం, పరిశుభ్రత వంటి విలువలను ప్రజలకు అందించారని, లాల్ బహదూర్ శాస్త్రి దేశ సేవ, నిజాయితీ, క్రమశిక్షణకు ప్రతీకగా నిలిచారని పేర్కొన్నారు. దేశాభివృద్ధి కోసం వారు చూపిన మార్గాన్ని నేటి తరాలు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని నిర్వహిస్తున్న 'స్వచ్ఛతే సేవ' కార్యక్రమాలను ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం చేయాలని, పరిసరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా భావించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది,మున్సిపల్ ప్రజాప్రతినిధులు వైస్ ఛైర్పర్సన్ యం.డి.షఫీ ఉల్లా,ఫ్లోర్ లీడర్లు అంగిరేకుల నాగార్జున,కుమ్మరి కుంట్ల వేణు,కౌన్సిలర్లు గండూరి రమేష్,భూక్యా జ్యోతి,ధరవత విజయ,బండారు మంగమ్మ,కోడి శిరీష,నాగుల వాసు,కొణతం రాజేష్ తదితరులు పాల్గొని గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు నివాళులర్పించారు.




## హఫీజ్‌పేట్‌లో వీధి కుక్కల స్వైర విహారం - వైద్య ఆరోగ్య శాఖ అవగాహన

**హఫీజ్‌పేట్ అక్టోబర్ 2 నేటి వెలుగు ప్రతినిధి**
హఫీజ్‌పేట్ ప్రాంతంలో వీధి కుక్కల స్వైర విహారం ఎక్కువైంది. గత కొద్ది రోజులుగా చిన్న పిల్లలు, పెద్దవాళ్లను కుక్కలు కరుస్తున్న ఘటనలు పెరుగుతున్నాయి. దీనివల్ల స్థానిక ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. స్వర్ణకుమారి ఆదేశాల మేరకు వైద్య ఆరోగ్య శాఖ బృందం హఫీజ్‌పేట్ లో పర్యటించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డా. రాకేష్ , హెల్త్ సూపర్‌వైజర్లు, లోకల్ మెడికల్ ఆఫీసర్, ఆశా మరియు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో వెంటనే అనిమల్ బర్త్ కంట్రోల్ (ఏబిసి) కార్యక్రమం చేపట్టాలని, కుక్కలకు యాంటీ రేబిస్ వ్యాక్సినేషన్ వేయాలని కోరారు. కుక్క కరిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రిలో యాంటీ రేబిస్ వ్యాక్సినేషన్ ఉచితంగా వేయించుకోవాలని సూచించారు.





# నాన్‌వెజ్ వల్ల ఇన్ని సమస్యలు వస్తాయా?

ప్రతి రోజూ నాన్ వెజ్ తింటే అనేక అనారోగ్య సమస్యలు వస్తాయి అంటున్నారు నిపుణులు. ప్రతి రోజూ నాన్ వెజ్ ఐటెమ్స్ తినే వారిలో ఖచ్చితంగా కొన్ని వ్యాధులు వస్తాయట. ఆహార అలవాట్లు.. శరీర ఆరోగ్యం మీదనే కాకుండా.. మానసిక ఆరోగ్యం మీద కూడా ప్రభావం చూపిస్తుంటాయి. రోజూ ఫాస్ట్ ఫుడ్స్, లేదా మాంసం తినే వారిలో సాధారణంగా డయాబెటీస్, బీపీ, క్యాన్సర్, ఊబకాయం, కొలెస్ట్రాల్ వంటి సమస్యలు వస్తాయి. అంతేకాదు మతి మరుపు కూడా వచ్చే అవకాశం ఉందట. ప్రతిరోజూ మాంసం తినే వారిలో వయసు పెరిగే కొద్దీ మతిమరుపు వచ్చే అవకాశం ఎక్కువ ఉంటుంది. ఎలా అనుకుంటున్నారా? ఆస్ట్రేలియాలోని బాండ్ యూనివర్శిటీలో 438 మంది వ్యక్తులపై పరిశోధన చేశారు ఆరోగ్య నిపుణులు. ఆహారపు అలవాట్లు జ్ఞాపకశక్తిపై ఎలా పని చేస్తున్నాయో తెలుసుకున్నారు. ఈ అధ్యయనం 438 మంది కొనసాగితే అందులో 108 మందికి అల్జీమర్స్ వ్యాధి వచ్చినట్టు తేలిందట. దీని ప్రకారం ఎక్కువగా నాన్ వెజ్ తింటే వయసు పెరిగే కొద్దీ మతిమరుపు వస్తుంది అంటున్నారు నిపుణులు. అంటే ఇంట్లో మనుషులను కూడా గుర్తించలేని పరిస్థితి కూడా వస్తుందట. ప్రతిరోజూ మాంసం తినేవారిలో అధిక బరువు, హై కొలెస్ట్రాల్, డయాబెటీస్, బీపీ, ఫ్యాటీ లివర్, గుండె సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం మరింత ఎక్కువ ఉంటుందట. ఈ సమస్యలు మాత్రమే కాదు ప్రతి రోజూ నాన్ వెజ్ తినే వారిలో నరాలకు సంబంధించిన సమస్యలు కూడా వస్తాయట. రోజూ పండ్లు, కూరలు, గింజలు తినే వారిలో నరాలకు సంబంధించిన సమస్యలు అసలు కనిపించడం లేదని పరిశోధనలో తేలిందట. మాంసాహారాలు ఎక్కువగా తీసుకుంటే నరాల సమస్యలు వస్తాయి సో స్కిప్ చేయండి. ఎక్కువగా తినకుండా లిమిట్ గా తినడం వల్ల ఈ సమస్యల నుంచి బయటపడవచ్చు. అతి సర్వత్రా వర్జయేత్. సో మితంగా తిని ఆరోగ్యంగా ఉండండని సలహా ఇస్తున్నారు నిపుణులు.



నేటి వెలుగు
నేటి సమాజం... నేటి వెలుగు... తెలుగు దినపత్రిక
ప. నవీన్ కుమార్ గౌడ్

## ప్రజా సాహిత్యానికి ప్రాణం పోస్తున్న

**మంజీరా రచయితల సంఘం**

**మరసం 40 ఏళ్ల సభలో మాజీ మంత్రి హరీష్ రావు**



**హైదరాబాద్, అక్టోబర్ 2 నేటి వెలుగు**

కవులు అంటే కవిత్వాన్ని వెలువరించేవారు మాత్రమే కాదని మాటకు , పాటకు , ఆటకు ప్రాణం పోసే వారని క్రియాశీలకంగా నిరూపిస్తున్న మంజీరా రచయితల సంఘం భావితరానికి దిక్సూచి అని మాజీమంత్రి, శాసనసభ ఉపనేత తన్నీరు హరీష్ రావు అన్నారు. బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లోని సురవరం ప్రతాపరెడ్డి ఆడిటోరియంలో, గోపాల్ రెడ్డి వేదికపై శుక్రవారం జరిగిన మంజీరా రచయితల సంఘం 40 ఏళ్ల వార్షికోత్సవ మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కవిత్వం అంటే వేడుక కాదని ప్రజాపక్షంలో నిలబడడమని మరసం నిరూపించడం చారిత్రాత్మకమని చెప్పారు. 40 ఏళ్లు సాహిత్య సంస్థ నడిపించడం కత్తి మీద సాము లాంటిది చెప్పారు. నిర్బంధాలను, బెదిరింపులను, రాజ్య హింసను తట్టుకొని నిలబడిన మరసం సామాజిక సమస్యల పరిష్కారాన్ని భుజాల మీదికి ఎత్తుకున్నదని తెలిపారు .మంజీరా రచయితల సంఘం లేకుంటే తెలంగాణ ఉద్యమం ప్రజ్వరిల్లేది కాదన్నారు. కవులను, రచయితలను, కళాకారులను, జర్నలిస్టులను ఏకం చేసి ఉద్యమాన్ని మలుపుతిప్పిన ఘనత మరసం దని చెప్పారు. ప్రభుత్వం ప్రకటించిన కోటి రూపాయల నగదు, ప్లాటును తిరస్కరించిన త్యాగశీలి, "నాగేటి సాలల్ల నా తెలంగాణ" పాటతో ప్రజల్లో ఎనలేని చైతన్యం కల్పించిన కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత నందిని సిద్ధారెడ్డి, మాట, ఆట,పాటలతో ఉద్యమాన్ని ఉరకలెత్తించిన దేశపతి శ్రీనివాస్ , 41 రోజుల సకల జనుల సమ్మె భేరితో పాలకులను కదిలించిన దేవి ప్రసాద్, జర్నలిస్టులను ఉద్యమం లో భాగస్వాములను చేసిన విరాహత్ అలీ కృషి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు పునాదిరాళ్లని వివరించారు. మరసం సుదీర్ఘ ప్రస్తానానికి నిబద్ధతతే ప్రాణమన్నారు. భావితరానికి సరికొత్త స్ఫూర్తిని అందించాలని పిలుపునిచ్చారు. సాహిత్యంలో ఏఐ ప్రవేశిస్తుందని అయినప్పటికీ హృదయం పెట్టి మట్టి వాసనలతో రాసిన కవిత్వం, సాహిత్యం మాత్రమే సజీవంగా ఉంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు . పాశ్చాత్య దేశాల్లో అన్ని వర్గాల వారు పుస్తక పఠనం వైపు మరలుతుంటే మన దేశంలో ఉయ్యాలలుగే పిల్లల సైతం సెల్ ఫోన్లలో ఊగడం ఆందోళన కలిగిస్తుందని చెప్పారు. పుస్తక పఠనాన్ని పెంపొందించాలని కోరారు .కాంగ్రెస్ ప్రభుత్వానికి సాహిత్యం పై ప్రేమ లేదని ఆయన విమర్శించారు. తమ ప్రభుత్వం రాగానే తెలంగాణ అకాడమీ ఏర్పాటు చేయడం ,ప్రపంచ తెలుగు మహాసభలను నిర్వహించి తెలంగాణ ఖ్యాతిని ప్రపంచం నలుమూలల చాటడం జరిగిందని వివరించారు. కాగా మూడు సంవత్సరాల నుంచి ఈ ప్రభుత్వం తెలంగాణ అకాడమీ కి తాళం వేయడం, వారి సాహిత్య నిర్లక్ష్యానికి నిదర్శనం అని పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో మంజీరా నదిలోని చుక్క నీటిని వాడుకునే అవకాశం, ఒక్క చెక్ డాం ను నిర్మించే ప్రయత్నం జరగలేదని విమర్శించారు. తమ ప్రభుత్వం రాగానే మంజీరా నదిపై చెక్ డ్యామ్ లను నిర్మించిందని , ఉమ్మడి మెదక్ జిల్లాలోని బీడు పడ్డ భూములను పచ్చగా మార్చిందని వివరించారు.

మరసం వ్యక్తి కేంద్రం కాదు..విషయ కేంద్రం

ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్

మంజీరా రచయితల సంఘం వ్యక్తి కేంద్రంగా పనిచేయలేదని వస్తువు , విషయము కేంద్రంగా పనిచేస్తుందని ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ చెప్పారు. ఒక లక్ష్యంతో, ఆశయంతో నడుస్తుందని చెప్పారు. ఉద్యమాలకు ఆటగా , మాటగా, గొంతు గా మారిందని తెలిపారు.విభిన్న వ్యక్తులను, భావజాలాలను , సంస్థలను ఒక వేదికపై తీసుకువచ్చి నడిపించిన ఘనత మరసందని తెలిపారు. తన సాహిత్య, సాంస్కృతిక వికాసానికి మరసం పునాది పరిచిందని తెలిపారు .బెల్లి లలిత లాంటి అద్భుత కళాకారులను మరసం వెలుగులోకి తీసుకొచ్చిందని తెలిపారు.

మరసం ఎప్పుడూ పీడితుల పక్షమే

కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత నందిని సిధారెడ్డి

మంజీరా నది స్ఫూర్తితో ప్రారంభమైన మంజీరా రచయితల సంఘం ఎప్పుడు ప్రజల పక్షమే వహిస్తుందని కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత, మరసం వ్యవస్థాపకులు, కవి రచయిత డాక్టర్ నందిని సిద్ధారెడ్డి స్పష్టం చేశారు. నిర్బంధాలను, అవరోధాలను ఎదుర్కొంటూ అన్ని వర్గాల వారికి వేదికగా నిలుస్తుందని తెలిపారు. సామాజిక, సాంస్కృతిక, రాజకీయ ఉద్యమాలకు మరసం ప్రేరణగా నిలిచిందన్నారు. అన్ని వర్గాల ప్రజలతో, పల్లెలతో మరసం మ మైకమైందని చెప్పారు. మరసం కవులకు, రచయితలకు, కళాకారులకు, జర్నలిస్టులకు స్ఫూర్తి నింపిందని తెలిపారు.

మాది తల్లి బిడ్డల అనుబంధం

టీయూడబ్ల్యూజే అధ్యక్షులు విరాహత్ అలీ

మెతుకుసీమలో మంజీరా రచయితల సంఘంతో జర్నలిస్టులకు తల్లి బిడ్డలకు ఉండే బంధం ఉందని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ తెలిపారు. మరసం కవుల రచనలు వార్తలుగా , జర్నలిస్టుల వార్తలు కవితలుగా మారినట్టు పేర్కొన్నారు. ఎన్నో నిర్బంధాలను ఎదుర్కొని, ప్రజల గొంతుకగా నిలబడి, మరసంతో కలిసి జర్నలిస్టుల సంఘం పోరు చేసినట్లు ఆయన తెలిపారు. మరసం అందించిన స్ఫూర్తి తోనే 25 ఏళ్ళ క్రితం జర్నలిస్టుల బతుకులపై తాము "కలం రాగాలు" ఆడియో క్యాసెట్ ను నిర్మించినట్లు విరాహత్ చెప్పారు. జిల్లాలో జర్నలిస్టులు నిర్బంధాలను ఎదుర్కోవడంలో మరసం అండగా నిలిచినట్లు చెప్పారు.

స్తబ్దతను బద్దలు కొట్టాలి టీఎన్జీవోల సంఘం పూర్వ అధ్యక్షులు దేవి ప్రసాద్ సమాజంలో పెరుగుతున్న స్తబ్దతను కవులు, రచయితలు బద్దలు కొట్టాలని టిఎన్జీవోల సంఘం పూర్వాధ్యక్షులు దేవి ప్రసాద్ పిలుపునిచ్చారు. మేధావుల మౌనం ప్రమాదకరమన్నారు. సంక్షోభాలను అధిగమించడానికి పోరాటాలు కావాలన్నారు. మరసం ప్రజా పోరాటాలకు మద్దతుగా నిలబడిందని తెలిపారు. మహాసభకు మరసశీ అధ్యక్షులు రంగాచారి అధ్యక్షత వహించారు. ప్రధాన కార్యదర్శి సిద్ధంకి యాదగిరి నివేదిక సమర్పించారు. సమావేశంలో తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షుడు నాగేశ్వరం శంకరం, సీనియర్ పాత్రికేయులు కే అంజయ్య, తోట అశోక్, కవులు పపప్పుల రాజిరెడ్డి, అలాజిపూర్ కిషన్, భగవాన్ రెడ్డి తదితరులు ప్రసంగించారు. అంతకుముందు ప్రెస్ క్లబ్ ముందు మరసం జెండాను ఆవిష్కరించారు. ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ ప్రార్థన గీతాన్ని ఆలపించారు. మహా కవులను, రచయితలను స్మరించారు. పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. మహాసభకు తెలంగాణ నలుమూలల నుంచి కవులు, రచయితలు, కళాకారులు, జర్నలిస్టులు హాజరయ్యారవ్వడంతో బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ కిక్కిరిసిపోయింది.

చైతన్యాన్ని అందించిన వక్తల ప్రసంగాలు

మరసం 40ఏళ్ళ వార్షికోత్సవ సందర్భంలో అంశాలపై నిర్వహించిన సాహిత్య సభలు సభికులను ఆలోచింపజేసాయి. సాహిత్యం – మహిళా దృక్పథం అంశంపై సాహిత్య విమర్శకురాలు నెల్లుట్ల రమాదేవి, సాహిత్యం – దళిత దృక్పథం అంశంపై కోయి కోటేశ్వరరావు, సాహిత్యం – ద్రావిడ దృక్పథం అంశంపై జిలుకర శ్రీనివాస్ లు మాట్లాడారు. అనంతరం నిర్వహించిన కవి సమ్మేళనంలో 30మంది కవులు పాల్గొన్నారు.



# గ్రామ స్వరాజ్యమే గాంధీజీ స్వప్నం

- **ప్రజల భాగస్వామ్యంతోనే అభివృద్ధి: మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ సునీతావెంకన్న**
- **గాంధీజీ ఆశయాలను నిత్య జీవితంలో ఆచరించడమే ఆయనకిచ్చే నిజమైన గౌరవం: చిలువేరు సమ్మయ్య గౌడ్**

**కేసముద్రం ప్రతినిధి, అక్టోబర్ 2, నేటి వెలుగు ప్రతినిధి:**



స్వాతంత్ర్య సమరంలో సత్యం, అహింస అనే ఆయుధాలతో దేశ ప్రజలను ఏకం చేసి, భారతదేశానికి స్వేచ్ఛా స్ఫూర్తిని అందించిన జాతిపిత మహాత్మా గాంధీ 157వ జయంతి వేడుకలను కేసముద్రం మండల కేంద్రంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ ఆధ్వర్యంలో గాంధీ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక నేతలు, కార్యకర్తలు భారీగా పాల్గొని గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ కార్యక్రమానికి మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో గాంధీజీ పోషించిన చారిత్రక పాత్రను, ఆయన అందించిన అమూల్యమైన సేవలను నాయకులు స్మరించుకున్నారు.ప్రజల కోసం రాజకీయాలు.. పదవుల కోసం కాదు: చిలువేరు సమ్మయ్య గౌడ్ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ "గాంధీజీ దృష్టిలో రాజకీయాలు అంటే పదవులు, అధికారం కావు; అది ప్రజా సేవకు ఒక పరమ పవిత్రమైన సాధనం. సమాజంలో చివరి వరుసలో ఉన్న పేదవాడి కన్నీరు తుడవడమే నిజమైన ప్రజాసేవ అని గాంధీజీ తన జీవితాంతం ఆచరించి చూపారు. సత్యం, అహింస, సేవ అనే మూడు మూలస్తంభాలను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో భాగం చేసుకోవాలి. గాంధీజీ ఆశయాలను కేవలం జయంతి రోజున స్మరించుకోవడంతో సరిపెట్టకుండా, మన నిత్య జీవితంలో ఆచరణలో పెట్టడమే ఆయనకు మనం ఇచ్చే అసలైన నివాళి, గౌరవం" అని పిలుపునిచ్చారు. గ్రామ స్వరాజ్యమే గాంధీజీ స్వప్నం: మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి ముఖ్యఅతిథి, మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి మాట్లాడుతూ "భారతదేశ ఆత్మ గ్రామాలేనని గాంధీజీ బలంగా విశ్వసించారు. ప్రతి గ్రామం స్వయం సమృద్ధి సాధించి ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. స్థానిక సమస్యలను స్థానిక ప్రజలే పరిష్కరించుకునేలా గ్రామ



పంచాయతీలకు పూర్తి అధికారాలు ఉండాలన్నదే గాంధీజీ కల. సమాజంలో అత్యంత వెనుకబడిన చివరి వ్యక్తికి సైతం నిర్ణయాధికారంలో భాగస్వామ్యం లభించినప్పుడే ప్రజాస్వామ్యానికి నిజమైన అర్థం, సార్థకత చేకూరుతాయి" అని స్పష్టం చేశారు.గాంధీజీ కేవలం ఒక వ్యక్తి మాత్రమే కాదని.. ఆయనొక మహత్తర ఆలోచన, సిద్ధాంతం, నిత్య స్ఫూర్తి అని ఈ సందర్భంగా పలువురు వక్తలు కొనియాడారు. ఆయన చూపిన సత్యం, అహింస, స్వచ్ఛత, సేవ, గ్రామ స్వరాజ్య మార్గాలు నేటి ఆధునిక సమాజానికి కూడా అత్యంత ఆవశ్యకమని పేర్కొన్నారు. పదవులు కోరని పావనమూర్తిగా, కోట్లాది ప్రజల హృదయాలను గెలుచుకున్న మహనీయుడిగా గాంధీజీ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని చెప్పారు. గాంధీజీని కేవలం విగ్రహాల్లో చూడటం కాకుండా, ఆయన ఆశయాలను మన ఆచరణలో చూపించడమే 157వ జయంతి సందర్భంగా ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు ఏకగ్రీవంగా స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో గుగులోత్ దస్రునాయక్, వైస్ చైర్మన్ అంబటి మహేందర్ రెడ్డి, ఆర్టిఏ మెంబెర్ రావుల మురళీ,కౌన్సిలర్లు తరాల వీరేష్,కిషోర్ నాయక్, భధ్యానాయక్,రాంబాబు,రడం వెంకన్న,రడం శ్రీనివాస్,బానోత్ లక్ష్మి బాలు,కొత్త ప్రభాకర్,ఆయూబ్ ఖాన్,దామరకొండ ప్రవీణ్,సామల నర్సయ్య,ముదిగిరి సాంబయ్య,వోలం రమేష్,వోలం రాజు,వోలం మురళీ,మార్కెట్ డైరెక్టర్ యాదగిరి,మాజీ ఎంపీటీసీ బాలు నాయక్,మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ గౌడ్,ఎండీ రఫి,పోకల శ్రీనివాస్,సుధాకర్, శ్రీహరి,రాజేష్, రాపోలు శ్రీనివాస్,పార్వతి, ప్రభురాని,ధనలక్ష్మి,పాస్టర్ వీరన్న, లక్ష్మన్ నాయక్,మిట్టగడుపుల యాకుబ్,నాగేంద్ర చారి, వెంకన్న గౌడ్,రియాజ్, ముజ్జు, రషీద్ ఇంకా మండలంలోని వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు,పార్టీ అనుబంధ సంఘాల నాయకులు,పార్టీ అభిమానులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జైలు నుంచి బయటకొచ్చాక గాంధీజీని ఆదర్శంగా తీసుకోండి







**నల్గొండ జిల్లా అక్టోబర్ 2 నేటి వెలుగు ప్రతినిధి**

జైలు జీవితం నుండి బయటికి వచ్చిన తర్వాత గాంధీజీని ఆదర్శంగా తీసుకొని జీవించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఖైదీలకు పిలుపునిచ్చారు. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా శుక్రవారం నల్గొండ జిల్లా జైలులో నిర్వహించిన ఖైదీల సంక్షేమ దినోత్సవానికి అయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఖైదీలు జైలు నుండి బయటకు వచ్చిన తర్వాత నవ సమాజ నిర్మాణం లో భాగస్వాములు కావాలని, ఇందుకు ఖైదీలలో మార్పు రావాల్సిన అవసరం ఉందని, ముందుగా అ మార్పు తనలోనే రావాలని, గతంతో పోలిస్తే సమాజంలో ప్రస్తుతం అనేక మార్పులు వచ్చాయని, ఒకప్పుడు చదువు అంతగా ఉండేది కాదని, ప్రస్తుతం అందరూ చదువుకోవాలని కోరుకుంటున్నారని, జైలులో చదువు రాని ఖైదీలు తప్పనిసరిగా చదువు నేర్చుకోవాలని, జిల్లా యంత్రాంగం తరఫున బోధకులను ఏర్పాటు చేస్తామని చెప్పారు. సమాజానికి తగ్గట్టుగా అందరూ నడవడికను మార్చుకోవాలని, చెడు అలవాట్లకు లోను కాకుండా ఉండాలని చెప్పారు. "పాఠశాలలో ఎక్కువ మంది ఉండాలి, జైల్లో తక్కువ మంది ఉన్నప్పుడే" ఆ సమాజం బాగుపడుతుందని అన్నారు. ప్రభుత్వం ఖైదీలకు జైలులో అన్ని సౌకర్యాలను కల్పించడం జరుగుతున్నదని, వాటన్నిటిని సద్వినియోగం చేసుకోవాలని, శిక్ష అనుభవించి బయటికి వచ్చిన ఖైదీలు ఒక లక్ష్యంతో జీవించాలని, స్వయం ఉపాధి చూసుకోవాలని ,ప్రభుత్వం కూడా స్వయం ఉపాధి కల్పించేందుకు సహకరిస్తుందని తెలిపారు. జైల్లో మంచి అలవాట్లను నేర్చుకుని మంచి మనిషిగా బయటకు రావాలని ఆయన పిలుపునిచ్చారు . జిల్లా మొదటి అడిషనల్ సెషన్స్ జడ్జి కె. కవిత మాట్లాడుతూ జైల్లో ఖైదీలకు అనేక సౌకర్యాలు ఉన్నాయని, ఖైదీలు వాటిని సద్వినియోగం చేసుకుంటూ ఓపికగా ఉండి సంస్కారవంతులై జైలు నుండి బయటకు రావాలని పిలుపునిచ్చారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రెటరీ ,సీనియర్ సివిల్ జడ్జి హిమబిందు మాట్లాడుతూ ఖైదీలు మానవతా విలువలు నేర్చుకోవాలని, వారిని వారే మార్చుకోవాల్సిన అవసరం ఉందని, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, చదువురాని వారు చదువుకోవాలని, జైల్లో ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అదనపు ఎస్ పి రమేష్ మాట్లాడుతూ చిన్న చిన్న తప్పిదాల వల్ల జైలు పాలైన వారు తప్పులు చేస్తే ఎలాంటి శిక్షలు ఉంటాయో చట్టాలను గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉందని, అలాగే సమాజాన్ని గురించి కూడా తెలుసుకోవాలని, జైలు జీవితం తర్వాత మంచి పౌరులుగా మెలగాలని చెప్పారు. జైలు సూపరింటెండెంట్ కే. ఆనందరావు, జిల్లా జైలు డాక్టర్ కిరణ్ మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ,ఎడిజేలు వివిధ పోటీలలో గెలుపొందిన ఖైదీలకు బహుమతులను పంపిణీ చేశారు.జైలర్ అచ్చయ్య,బాలకృష్ణ తదితరులు ఉన్నారు.

# ఒత్తిడిని తగ్గించుకోవాలంటే ఏం చేయాలో తెలుసా?

ఈ రోజుల్లో ఉద్యోగ రీత్యా లేదా ప్రేమ, డబ్బు లేదా ఫ్యామిలీ పరంగా ఏదయినా కారణం చేత చాలామంది టెన్షన్ లేదా ఒత్తిడికి గురవుతారు. దీని వలన మన మానసిక ఆరోగ్యం దెబ్బతింటుంది. ప్రతి చిన్న దానికి ఎక్కువగా ఆలోచించడం వలన కూడా టెన్షన్, ఒత్తిడి వంటివి పెరుగుతాయి. మనం ఇతరులతో ఎలా మాట్లాడాలి వారు మనకు ఎలా స్పందిస్తారో ముందుగా ఊహించుకొని మనం అనుకున్న అంచానాలు రీచ్ అవ్వకపోయినా ఒత్తిడికి గురవుతారు. కాబట్టి మనం ప్రతి విషయంలో ఎలా జరిగిన దానిని స్వీకరించగలగాలి అంతేగాని దాని గురించి ఆలోచిస్తూ ఉండకూడదు. మన మూడ్ సరిగ్గా లేకపోయిన ఆ సమయంలో మనం తీసుకునే నిర్ణయాలు చెడుగా ఉంటాయి. దీని వలన మనం అవతలివారిలో నెగిటివిటీ ని పెంచిన వారమవుతాము. తరువాత మనం వారు మన గురించి ఏమి ఆలోచిస్తున్నారో అని అనుకుంటూ ఉంటాము ఇలా ఆలోచనలతో ఒత్తిడికి గురవుతాము. కాబట్టి మన మూడ్ బాగోలేనప్పుడు ఎటువంటి నిర్ణయాలు తీసుకోకపోవడమే మంచిది. లావుగా ఉన్నామని లేదా సన్నగా ఉన్నామని లేదా ఏదయినా మానసిక, శారీరక సమస్య వచ్చినా కొందరు చాలా బాధపడుతుంటారు. అంతే కానీ సమస్యకు పరిష్కారం వెతకరు. కాబట్టి మనం ఏదయినా సమస్య వచ్చినప్పుడు బాధపడకుండా దానికి పరిష్కారం వెతకాలి. ఈ మధ్య చాలామంది దానిలోనే సినిమాలు, సీరియళ్లు, షోస్ చూస్తున్నారు కాబట్టి దీని వలన మనం ఎక్కువ సమయం స్క్రీన్ మీద గడుపుతున్నారు. దీని వలన మెంటల్ హెల్త్ ఇష్యూస్ వచ్చే అవకాశం ఉంది.



కాబట్టి మనం లో సినిమాలు, సిరీస్ లు చూసేటప్పుడు మధ్యమధ్యలో బ్రేక్ ఇస్తూ ఉండాలి దాని వలన మన ఆరోగ్యానికి మంచిది. ఒత్తిడి వలన మనకు గుండె సమస్యలు, ఆస్తమా, హైపర్ టెన్షన్, జుట్టు రాలడం వంటి సమస్యలు వస్తాయి. ఒత్తిడిని, టెన్షన్ ను తగ్గించుకోవడానికి మనం మొదట ఎక్కువగా ఆలోచించడం తగ్గించు కోవాలి. ఇంకా యోగా, ధ్యానం వంటివి చేస్తూ ఉండాలి. వీటి వలన రిలీఫ్ గా ఉంటుంది.

Edited, Published and owned by **PAMANAGUDNDLA NAVEEN KUMAR,** Printed at **SRI printers** at H.No. 1-47/1, Ganesh Nagar, Dandampelly, Nalgonda , Telangana State : Editor, **PAMANAGUDNDLA NAVEEN KUMAR** : **RNI No. TELTEL 2023/88559**, Cell : **9553276552,**